# పూతరేకులు

(జోక్స్ బాక్స్)




సుధామ

## తేడా

"లాండ్ ఫోన్‌కు సెల్‌ఫోనుకు తేడా ఏంటి?" అడిగింది శైలజ.

"ఒకటి చూపుడు వేలితో నొక్కేది. ఇంకోటి బొటనవేలితో నొక్కేది" అన్నాడు రాజు.

## హి/టి ంగ్లీషు ... (ఈ భాషే వేరు)

కలంకారీ: లీక్ అవుతున్న పెన్ను

బస్ బస్ : బస్సులింక చాలు

సమ్మె: కొంత మొత్తం (SUM A)

వార్త: యుద్ధం ఉంది(వార్ థా)

గోవిందు: విందుకు వెళ్లు

నారిమన్ పాయింట్: స్త్రీ మనస్సులోని సంగతి

## కాసింత నవ్వు

నువ్వు నవ్వితే నవ్వు నవ్వుతుంది.
అలా నవ్వు దవ్వు దవ్వులకూ
విస్తరిస్తుంది.
రువ్విన ఒక్క నవ్వు బలం అది
నువ్వు నవ్వుతూ ఉండాలని
కోరుకుంటుంది నా మది.

## తప్పకుండా

వెంగళప్పతో అతని గర్ల్ ఫ్రెండ్ అంది– "మన ఎంగేజ్‌మెంట్ రోజు నువ్వు నాకు తప్పక రింగివ్వాలి?"

"అలాగే నీ సెల్‌ఫోన్ నెంబర్ ఇవ్వు" అన్నాడు వెంగళప్ప.

## ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: "బ్రూస్‌లీని ఛత్రపతి శివాజీ కలిసినప్పుడు ఏమంటాడు?"

జవాబు: "నువ్వు కరాటే– నేను మరాఠే"

## SMS

### సరదా మాటల శైలి

మాటని,
హృదయాన్ని,
చాలా జాగ్రత్తగా హ్యాండిల్
చేయాలి!....
మాట
పెగిలినప్పుడు,
హృదయం
పగిలినప్పుడు
తిరిగి వాటిని సంస్కరించలేం!



# పేరు

నాలుగేళ్ల చిన్ని ఇంటికి వాళ్ల నాన్నగారి ఫ్రెండు ఓ పెద్ద కుక్కను వెంటబెట్టుకు వచ్చారు. "పాపా! మా కుక్క పేరేమిటో తెలుసా సీజర్, మోనా, లాంటి ఇంగ్లీషు పేరు కాదు చక్కగా శాలివాహన" అన్నాడాయన.

'ఓహో' అని ఊరుకుంది చిన్ని.

చిన్ని సంతోషించినట్లు కనపడకపోవడంతో ఆయనకు సందేహం కలిగింది.

"ఇంతకీ శాలివాహన అంటే ఎవరో తెలుసా నీకు? అని అడిగాడు

"తెలియకపోవడమేం? ఇప్పుడే చెప్పారుగా మీరు, కుక్క అని" అంది చిన్ని.

# ఇష్టం

కొత్తకోడలితో అత్తగారు-

"చూడు తల్లీ! నాకు దోసెలు, మీ మామయ్యగారికి ఇడ్లీలు, మీ మరిదికి వడలు, మీ బావగారికి పెసరట్లు, మీ ఆయనకు పూరీలు ఇష్టం. మరి నీకేది ఇష్టం?" అని అడిగింది అత్త.

"వేరు కాపురం" అంది కోడలు.

# ఉపాయం



"దేశ ఆర్థిక పరిస్థితి బాగు పడాలంటే ఏం చేయాలి? అడిగాడు కొత్త మంత్రి.

"ఉపన్యాసాలమీద పన్ను వేయాలి సార్" చెప్పాడు సెక్రటరీ.

# హేతువు

'రామం వెర్రిబాగులోడు అని నీకెలా తెలిసింది' అడిగింది శారద విజయని.

'పాపం పావురం చచ్చిపోయినట్టుంది రామం, అంటే 'ఎక్కడా?' అని ఆకాశం వైపు చూశాడు మరి.' అంది విజయ

## SMS

### సరదా మాటల శైలి

నేను నిన్ను చూడాలని తహతహలాడుతున్నాను. నిన్ను పలకరించాలని పరితపిస్తున్నాను. కానీ నిన్ను చేరలేకోతున్నాను. ఈ వెధవ గేట్ కీపర్ జూలోకి రావడానికి టిక్కెట్టు చూపించమంటున్నాడు నన్ను.

## చిత్రభాషణం



ప్రియమైన నీకు- ఇదే నా మొదటి ప్రేమ లేఖ- మధురా నగరిలో - నువ్వు నేను- ప్రేమించుకుందాం రా- పెళ్లిపుస్తకం- చదువుకున్న అమ్మాయిలు - తోడూనీడా

### ప్రశ్న ♦ జవాబు

ప్రశ్న: ఏ ప్లేటు టిఫిన్ తినడానికి పనికిరాదో చెప్పు చూద్దాం.

జవాబు: నేమ్‌ప్లేటు.



### వెంట పడింది.

"ఓ నల్లపిల్లి విడవకుండా వెంటబడింది అనుకో అది అదృష్టమా దురదృష్టమా?" అడిగాడు కృష్ణమోహన్ చంద్రస్వామిని.

"అది వెంబడించింది మనిషినా, ఎలుకనా అన్నదాన్ని బట్టి ఆధారపడి వుంటుంది అది" అని జవాబు ఇచ్చాడా స్వామి.

## గలగలా

ఎక్కడయినా, ఎప్పుడయినా
ఏ రూపంలోనయినా ఇమిడిపోగలగడం
నీటిని చూసి నేర్చుకోండి.
హాయిగా గలగలమంటూ ఉండండి.
కొత్త సంవత్సరం శుభాకాంక్షలు

### వెతుకు

"ఈ కంప్యూట్యర్ మౌస్ కనబడటం లేదేం? ఎటు పోయినట్టు?"

"ఒరేయ్ రాత్రి ఎలుకల బోను తెచ్చి పెట్టిందెవర్రా? ఈ మౌసు అందులో ఉంది."

### మరియునూ..

"కొంచెం శాంతంగా ఆలోచిస్తే చాలా మటుకు విడాకులు తప్పిపోతాయి." అంది లాయర్ ఉష, కొలీగ్ నాగేశ్వర్రావ్‌తో.

''అలాగే పెళ్లిళ్లు కూడా'' అన్నాడతను కూల్‌గా.

## SMS

### సరదా మాటల శైలి

"తీవ్రవాదులు మా కాలేజీ లెక్చరర్లని కిడ్నాప్ చేసి యాభైలక్షల రూపాయలు ఇవ్వకపోతే కిరోసిన్ పోసి తగలెడతామని బెదరిస్తున్నారు. దయచేసి ఉదారంగా విరాళాలు ఇవ్వండి. నేను పదిహేను లీటర్లు విరాళం ఇచ్చాను.."

## SMS

### సరదా మాటల శైలి

మొన్న శ్మశానం దగ్గర ఓ దయ్యాన్ని చూసి అందరూ ఒకటే పరుగు. నేను మాత్రం పరిగెత్తలేదు. ఎందుకో తెలుసా?

... .... .......

అటుగా వచ్చింది నువ్వని నేను గుర్తుపట్టాను.

## తాళం

"ఏమండీ నేను పాడతాను. మీరు తాళం వేయరూ" అడిగింది ఆండాళ్లు.

'ఓ ఎస్ అలాగే! మొదలెట్టు'

అని ఆవిడ పాట అందుకోగానే లేచి గది బయట గొళ్లెం పెట్టి, తాళం వేసి వెళ్లి పోయాడా భర్త.

***

## హి/టి ంగ్లీషు (ఈ భాషే వేరు)

ADD PLANTS: కలుపుమొక్కలు

DOT CURRY: చుక్కకూర

DUE TEA డ్యూటీ : బకాయి చాయ్

పుష్కలం: (పుష్ కలం) కలమును త్రోయుట

ఎగ్జామ్: (ఎగ్ జామ్) గుడ్డు మరియు జామ్

ఫిర్యాదు: ఫిర్ మళ్లీ యాద్ (గుర్తుకు రావడం)

## ఇష్టం

'మా నాన్నకు క్రికెట్ ఇష్టం. మా మమ్మీకి చెస్ ఇష్టం.'

'మరి... నీకు'

'వాళిద్దరూ కలిసి కీచులాడటం'

***

## సహజంగా

'పౌరాణిక చిత్రానికి సెన్సార్ వాళ్లు'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారా? అదేంటి?

'ద్రౌపది వస్త్రాపహరణం సీను కొంచెం సహజంగా తీశాం లెండి.'

***

## మెనూ మార్పు

"మా ఆయన ఇవాళ దసరాకి స్పెషల్ వంటకం బంగళాదుంపల హల్వా చేయాలని చెప్పి బంగాళా దుంపలు తేవడానికి మొన్ననగా వెళ్లారు. మార్కెట్ నుంచి ఇవాళ్టి దాకా రాలేదు. ఏం చెయ్యాలో తోచక మీకు చెబుదామని వచ్చాను." అంది ఒకావిడ పోలీసుస్టేషనుకు వచ్చి. "బంగాళదుంపల హల్వా కాకపోతే కేరెట్ హల్వా చేయవచ్చుగా అమ్మా! దాని కోసం ఇంతదూరం రావాలా" అన్నాడు హెడ్‌కానిస్టేబుల్ తాపీగా.

## డోర్‌బెల్

ఓ వ్యక్తి డోర్‌బెల్ పనిచేయడం లేదు రిపేరు చేయమని శాంతాసింగ్‌ను పిలిచాడు.

నాలుగురోజుల తరువాత ఫోన్ చేసి... రమ్మంటే రాలేదేమని అడిగాడు .. దానికి శాంతాసింగ్...

"నేను రోజూ వచ్చి బెల్ కొడు తున్నా... మీరే తలుపుతీయడం లేదు" అని బదులిచ్చాడు.

***

## హి ంగ్లీషు (ఈ భాషే వేరు)
## టి

ఆగస్టు వచ్చిందా: ఆ అతిథి వచ్చిందా

నోటు= రెండు లేదు

అధికారులు: కార్లు అధికంగా ఉన్నవారు

బంతిపూలు: Ball Flowers

పరధ్యానం: others meditation

***

## SMS

### సరదా మాటల శైలి

దేవుడు పగటి కాంతిని సృష్టించాడు

అది సన్.

దేవుడు రాత్రి వెన్నెలని సృష్టించాడు

అది మూన్.

దేవుడు వినోదాన్ని సృష్టించాడు

అది ఫన్.

దేవుడు నిన్ను సృష్టించాడు

అది కార్టూన్.

## చిత్రభాషణం



నువ్వు నాకు నచ్చావ్ -

ఐతే - ఎలా చెప్పను-

బ్రహ్మచారి - జీవితం -

ఆనందనిలయం-

ఆ ఒక్కటీ అడక్కు.

## బరువు



క్లర్కు కుసుమకుమారి రీఫిల్‌తో నోట్స్ రాయడం చూసి ఆఫీసర్ అడిగాడు-

"అదేంటి రీఫిల్‌తో రాస్తున్నావ్. పెన్ను లేదా?"

"అబ్బే ! ప్రస్తుతం నాకు మూడో నెల. నిన్న డాక్టర్ చెకప్‌కు వెడితే ఆయన, గర్భిణిని కనుక నన్ను బరువులేమీ ఎత్తవద్దన్నారు సార్ అందుకని" అంది కుసుమకుమారి.

## హి/టి ంగ్లీషు... (ఈ భాషే వేరు)

"OCDE: ఓ సిడి ఈ
"ACD : ఏ సి డీ?
Mouth Village: నోరూరు
సాఫ్ట్ వేర్: నెమ్మది ఎక్కడుంది.

## అదెవత్తి

'నా హృదయం లోతుల నుండి నిన్ను ప్రేమిస్తున్నాను లతా!'

'మరి హృదయం ఎత్తుల మీద ఉన్నదెవత్తి?



***

## లాజిక్

'నిన్న నా కలలో ఓ అందమైన అమ్మాయి వచ్చింది. ఎంత బాగా ఉందనుకున్నావ్' అన్నాడుభర్త.

'బహుశా ఒక్కత్తే వచ్చి ఉంటుందే' అంది భార్య.

'అవును నీకెలా తెలుసు?'

'అందమైన వాళ్లాయన నా కలలోకి వచ్చాడు కదా!' అంది భార్య.

***

## ప్రశ్న♦జవాబు

ప్రశ్న: అసలు సిసలైన రాజకీయనాయకుడెవరు?

జవాబు: పుట్టిన పిల్లవాడికోసం ఓటర్లజాబితా వెతికేవాడు.

## అదంతే

మొగుడూ పెళ్లాం జానపద సినిమాకు వెళ్లారు. సినిమాలో యువరాణికి చెలికత్తెగా వేసిన ఓ నటిని చూపిస్తూ భార్య-

'ఏమండీ! రాణీ వేషం వేసిన ఆవిడకన్నా ఆమె పక్కన దాసిగా వేసిన ఆమే అందంగా ఉంది కదండీ' అంది.

ఆ మాటకు భర్త తలాడిస్తూ 'అదంతేనే. అలాగే ఉంటుంది. మన ఇంట్లో పనిమనిషి సత్తెమ్మ లేదూ' అని నాలుక కరుచుకున్నాడు.

***

## SMS

### సరదా మాటల శైలి

ఇవాళ 'యార్'
రేపు 'ప్యార్'
మర్నాడు 'ఇకరార్'
తర్వాత 'ఇంతజార్'
ఆ పై 'ఇంకార్'
ఇంకేముంది! మరో దేవదాసు
చేరుతాడు- బీర్‌బార్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1221**

* * *

**Read other books of Sudhama @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Sudhama&id=440**